సైబర్ సెక్యూరిటీ సభ్యులతో ఎస్పీ శబరీష్

సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయాలి

ములుగు ఎస్పీ శబరీష్

ములుగు, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ) : సైబర్ నేరాలు జరిగిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930 లేదా ఎన్‌సీఆర్పీ ఆన్‌లైన్ సైబర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ములుగు ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ సూచించారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నియమించిన సైబర్ వారియర్లకు సెల్ ఫోన్, సిమ్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో అదనపు డీజీపీ శిఖాగోయల్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్లను నియమించినట్లు తెలిపారు. బాధితులు వారి ఫిర్యాదు స్టేటస్ తెలుసుకునేందుకు టోల్‌ఫ్రీ నం బర్ 1930కు కాల్ చేయాలన్నారు. రాబోయే కాలంలో నేరాలు ఎక్కువగా సైబర్ క్రైమ్‌కు సంబంధించినవే ఉండే అవకాశం ఉన్నందున సైబర్ వారియర్లు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలన్నారు. సైబర్ క్రైమ్‌కు సంబంధించిన సాయం కోసం ములుగు పరిధిలో 8712657427, వెంకటాపూర్ 8712657418, పస్రా 8712657425, తాడ్వాయి 8712657426, ఏటూరునాగారం 8712657420, కన్నాయిగూడెం 8712657 419, మంగపేట 8712657 417, వాజేడు 8712657416, పేరూరు 8712657 414, వెంకటాపురం(నూగూరు) 8712657415 నంబర్లను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ సందీప్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ యాసిన్, సిబ్బంది జహీరుద్దీన్, శ్రీకాంత్, ఉమామహేశ్వర్, సైబర్ వారియర్లు పాల్గొన్నారు.

ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు

మాట్లాడుతున్న డీఎస్పీ సంపత్‌రావు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 2 : పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు కోరారు. గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మండలంలోని గొర్లవేడు తండాలో మంగళవారం తెల్లవారు జామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 11 ద్విచక్ర వాహనాలు, నంబర్ ప్లేట్ లేని 10 బైక్‌లు, 35 లీటర్ల గుడుంబా, సుమారు 500 లీటర్ల పానకాన్ని సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో సీఐ నరేశ్‌కుమార్, ఎస్సైలు సుధాకర్, సాంబమూర్తి, రవికుమార్, సీఆర్పీఎఫ్, టీఎస్ఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

కదిలిన మున్సిపాలిటీ యంత్రాంగం

- ప్రారంభమైన పారిశుధ్య పనులు
- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

కాల్వ తీస్తున్న పారిశుధ్య కార్మికుడు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 2 : భూపాలపల్లి మున్సిపాలిటీలోని విలీన గ్రామాల్లో పారిశుధ్య పనులు ప్రారంభమయ్యాయి. మంగళవారం 'నమస్తే తెలంగాణ'లో 'బాబోయ్.. కంపు' శీర్షికన ప్రచురితమైన కథనానికి మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ తన సిబ్బందితో ఉదయం నుంచి సాయంత్రం వరకు జంగేడులో మురుగు కాలువలు, రోడ్లపై ఉన్న చెత్తా చెదారాన్ని తీయించారు. ఈ నేపథ్యంలో జంగేడు గ్రామస్తులు 'నమస్తే తెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపారు.

పీవో, ఏపీవోలకు శిక్షణ తరగతులు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 2 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ విధులు కేటాయించిన పీవో, ఏపీవోలు ఈ నెల 4, 6వ తేదీల్లో నిర్వహించనున్న శిక్షణ తరగతులకు హాజరు కావాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిస్సోరీ హైస్కూల్‌లో రిపోర్టు చేయాలన్నారు. 490 మంది పీవోలు, 624 మంది ఏపీవోలకు శిక్షణ ఉంటుందని, అక్కడే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12తో పాటు ఎపిక్ కార్డు, విధులు కేటాయించిన ఉత్తర్వుల జిరాక్స్‌ను అందజేయాలన్నారు.

జవాబు ప్రకటన

తేది. 1-4-2024 రోజున నమస్తే తెలంగాణ పేపర్‌లో వచ్చినటువంటి బహిరంగ ప్రకటనకు జవాబు ప్రకటన ఏమనగా నా క్లయింటు అయిన దూలం రాజమౌళి, తండ్రి: రాజయ్య, గ్రామము: చింతకాని గారు ఇచ్చే జవాబు ప్రకటన ఏమనగా శ్రీ KVLN హరిబాబు, అడ్వకేటు గారు తన క్లయింట్లు అయిన 1) గుడుపు జ్యోతి మరియు గుడుపు స్నేహసాయి గార్లు చెప్పినటువంటి విషయాలు అబద్ధం మరియు సత్యదూరం.

కి।।శే।। గుడుపు సాంబశివరావు గారు మరణానంతరం తన పేర ఉన్నటువంటి ఆస్తులను తన వారసులు అయిన 1) గుడుపు జ్యోతి, గుడుపు స్నేహసాయి, గుడుపు సాయి జగన్నాథ్ గార్లు ఈ క్రింది విధంగా ఆస్తుల పంపకం చేసుకొని నా క్లయింటు దగ్గర పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని అమ్మివేసినారు.

1) గుడుపు జ్యోతి గారికి సర్వే నెం. 125/B లో విస్తీర్ణం 2-01 గుంటలు, సర్వే నెం. 126/Bలో విస్తీర్ణం: 1-30 గుంటలు, సర్వే నెం. 130/Bలో విస్తీర్ణం: 5-17 గుంటలు మొత్తం విస్తీర్ణం: 9-08 గుంటలు నిమ్మలగూడెం శివారులో గుడుపు జ్యోతికి వాటా వచ్చింది. ఇట్టి భూమిని గుడుపు జ్యోతి నా క్లయింటుకు తేది. 23-7-2020 రోజున సబ్-రిజిస్ట్రార్ ములుగు నందు (Registered Agreement of Sale Cum GPA with Position) ద్వారా నాక్లయింటు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

2) గుడుపు స్నేహసాయి గారికి సర్వే నెం. 74లో విస్తీర్ణం : 13-24 గుంటల భూమి ప్రతాపగిరి గ్రామము కాటారం మండలంలో ఆమెకు వాటా వచ్చింది.

3) గుడుపు సాయి జగన్నాథ్ గారికి సర్వే నెం. 116లో విస్తీర్ణం: 3-20 గుంటలు మరియు సర్వే నెం. 409లో 7-02 గుంటలు మొత్తం 10-22 గుంటలు చింతకాని గ్రామములో తనవాటాకు రాగా నా క్లయింటు అట్టి వ్యవసాయ భూమిని రిజిస్టార్ ఆఫీసు ములుగు నందు సాధారణ ప్రజానీకం చూస్తుండగా రిజిస్ట్రర్డ్ సేల్ డీడ్ నెం. 4103/2020 తేది. 15-07-2020న చేసుకున్నారు.

ఇట్టి జవాబు ప్రకటన ద్వారా నాక్లయింటు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు దగ్గర పెద్ద మొత్తంలో డబ్బును తీసుకుని రిజిస్ట్రర్ చేసి ఇంక ఎక్కువ మొత్తంలో నా క్లయింటు దగ్గర డబ్బులు తీసుకోవాలని మరియు నా క్లయింటును భయభ్రాంతులకు గురి చేయుచున్నారని శ్రీ KVLN హరిబాబు గారి ద్వారా తప్పుడు నోటీసు ఇచ్చినారు అని నా క్లయింటు తెలియజేస్తున్నాడు.

సం/- **దాసుంశ్రీధర్** Advocate
ఇ.నెం. 17-5-44, అల్లూరు, మం।। తిమ్మాపూర్,
జి।। కరీంనగర్. సెల్ : 9345691126, 9703072606

భారీ ఇసుక డంప్ సీజ్

వెంకటాపురం (నూగూరు), ఏప్రిల్ 2 : మండల కేంద్రం సమీపంలోని కంకలవాగుపై వంతెన నిర్మాణం కోసం అనుమతి లేకుండా నిల్వ ఉంచిన భారీ ఇసుక డంప్‌ను మంగళవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపిన ప్రకారం.. కంకలవాగు సమీపంలో ఇసుకను నిల్వ ఉంచారన్న సమాచారంతో సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. సుమారు 120 ట్రిప్పుల ఇసుకను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు.

ప్రజలు మార్పు కోరుకోలేదు

- కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయారు
- లోక్‌సభ ఎన్నికల్లో అదే తప్ప జరగకుండా జాగ్రత్త పడాలి
- ప్రతిపక్ష పాత్రను ధైర్యంగా పోషిస్తాం..
- బీఆర్ఎస్ పెద్దపల్లి లోక్‌సభ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

కాటారం, ఏప్రిల్ 2 : 'ముప్పుతిప్పలు పెడుతున్న వాళ్ల నుంచి రాష్ట్రాన్ని తెచ్చుకొని.. పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేసుకొని.. తిరిగి మళ్లీ వాళ్ల చేతిలోనే పెట్టాల్సి వచ్చింది.. ఇందులో ప్రజల తప్పు లేదు. రాష్ట్రంలో మార్పు కావాలని వారు కోరుకోలేదు. కేసీఆర్ ఇచ్చే దానికంటే వీళ్లు ఇంకొంచెం ఎక్కువ ఇస్తారంటే నమ్మారు. నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య. అందుకే ఆరు గ్యారెంటీలని ఆశపెట్టి ఎన్నికల్లో బయటపడ్డరు. అప్పుడు ఇచ్చిన వాగ్దానాలు ఇప్పుడేమయ్యాయి? వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలకు అర్థమయ్యేలా, మళ్లీ తప్పు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే రాష్ట్ర ప్రజలను కొంతవరకైనా కాపాడుకునే అధికారం, శక్తి మనకుంటది..' అని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్, మహాముత్తారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేసిన మహనేత కేసీఆర్ అన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలో నీళ్లు, కరెంటు లేని ఊరు కనిపించిందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను, వాగ్దానాలను పూర్తిగా అమలు చేయించేలా ప్రతిపక్ష పాత్రను ధైర్యంగా పోషిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికలయ్యాక కాంగ్రెస్ వాళ్లు తిరిగి ప్రజల వైపు చూడరని, అన్ని పథకాలను పక్కన పెట్టి రాష్ట్రాన్ని మళ్లీ పదేళ్లు వెనక్కి తీసుకువెళ్తారని, ఆ విపత్తు నుంచి ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ రైతులను ఆగమాగం చేస్తున్న కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలంటే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను మంచి మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత జక్కు రాకేశ్, కాటారం, పలిమెల మండలాధ్యక్షులు తోట జనార్దన్, జవ్వాజి తిరుపతి, కాటారం, మహాముత్తారం, మహదేవపూర్ యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, జైపాల్ నాయక్, మహిళా అధ్యక్షురాళ్లు రత్న సౌజన్యరెడ్డి, లింగమళ్ల రమ, కేదారి గీత, ఎంపీటీసీలు బాసాని రవి, ఎల్లయ్య, కోడి అర్జయ్య, శ్రీపతి సురేశ్, మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, నాయకులు మార్క రాముగౌడ్, పంతకాని సడువలి, ఊర వెంకటేశ్వర్ రావు, వంగల రాజేంద్రాచారి, జక్కు శ్రావణ్, ఉప్పు సంతోష్, వెంకటస్వామి, మహేశ్, బాలరాజు, రాదారపు స్వామి, రూపానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో ఇంకెన్ని ఘోరాలు చూడాల్నో..

మల్హర్ : ఐదేళ్లలో ఇంకెన్ని ఘోరాలు చూడాల్సి వస్తుందోనని బీఆర్ఎస్ పెద్దపల్లి లోక్‌సభ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ కల్యాణ లక్ష్మికి రూ. లక్ష ఇస్తే కాంగ్రెసోళ్లు లక్షకు మరో తులం బంగారం కలిపి ఇస్తామంటే ఆడపడుచులు ఆశపడ్డారని, మోసపోతున్నామని గ్రహించలేదన్నారు. తాను ఈ ప్రాంత రైతుల భవిష్యత్‌లో జరగబోయే నష్టంను, కష్టాలను ఎదుర్కొనేందుకు, ప్రశ్నించేందుకు మనకు ఒక ఆధారం ఉండాలనే కేసీఆర్ తనకు ఈ లోక్‌సభ ఎన్నికల్లో అవకాశం కల్పించారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామారావు, ఎంపీటీసీ రావుల కల్పనా మొగిలి, మాజీ జడ్పీటీసీ కోన శ్రీనివాసరావు, మాజీ మండలాధ్యక్షుడు తాజొద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేశ్, మధు, డైరెక్టర్లు సురేశ్, రాజేశ్వరరావు, రాము, రాధమ్మ, రాజయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులుండొద్దు

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

తాడ్వాయి, ఏప్రిల్ 2 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు తమ పంటలకు మద్దతు ధర పొందడానికి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ధాన్యాన్ని ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడ్డలు లేకుండా శుభ్రపరిచి కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతులు ఆధార్‌కార్డు, బ్యాంక్, పట్టాదారు పాసు పుస్తకాలు తీసుకురావాలని సూచించారు. ధాన్యంలో కోతలు విధించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డీఏవో విజయ్‌చంద్ర, డీసీవో సర్దార్‌సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, తహసీల్దార్ రవీందర్, ఎల్‌డీఎం రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

- 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
- పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 2 : పార్లమెంట్ ఎన్నికల ఖర్చుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఫ్లయింగ్‌స్క్వాడ్, వ్యయ నోడల్ అధికారులు, వీడియో సర్వేలైన్స్, వీడియో వ్యూయింగ్, అకౌంట్, స్టాటిక్ సర్వేలైన్స్ బృందాలు, మానిటరింగ్ సెల్, కాల్‌సెంటర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సెక్టార్ అధికారులు, నోడల్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరిగే సభలు, సమావేశాలు, ప్లెక్సీలు మొదలైన ఖర్చుల వివరాలను ఈసీ మార్గదర్శకాల మేరకు అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలన్నారు. ఈ నెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు కానున్నందున ప్రతి బృందం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యం, యువతకు క్రీడా సామగ్రి, బహుమతులు, ఇతర వస్తువులు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని, ఎన్నికల విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది ఫామ్-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. అభ్యర్థులు, నాయకులు కోడ్‌ను ఉల్లంగిస్తే సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాని, కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు.

సరిహద్దుల్లో చెక్ పోస్టులు : ఎస్పీ కిరణ్ ఖరే

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నామని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.

జాబ్ మేళాను వినియోగించుకోవాలి

ఏటూరునాగారం, ఏప్రిల్ 2 : గ్రామీణ ప్రాంత నిరుద్యోగుల కోసం నిర్వహిస్తున్న జాబ్‌మేళాను అర్హులు వినియోగించుకోవాలని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా సూచించారు. డిగ్రీ కళాశాలలో మంగళవారం జాబ్‌మేళా ఏర్పాటు చేయగా ప్లేస్‌మెంట్ సెల్, కేరీర్ గైడ్ సెల్ ఆధ్వర్యంలో టైమ్స్ ప్రో సౌజన్యంతో ఏడు కంపెనీలకు సంబంధించిన బ్యాంకులు, ఈకామర్స్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో మొదటిసారిగా నిర్వహించిన జాబ్ మేళాతో నిరుద్యోగులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందవచ్చన్నారు. వివిధ జిల్లాల నుంచి దాదాపు 200 మంది అభ్యర్థులు అర్హత పరీక్షకు హాజరు కాగా యాక్సిస్ బ్యాంకులో 25, ఐసీఐసీఐ బ్యాంకులో 40 మంది ఎంపికైనట్లు తెలిపారు. మేళాలో ప్లేస్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవీందర్, కెరీర్ గైడ్ సెల్ కన్వీనర్ డాక్టర్ స్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గన్ సింగ్, రమేశ్‌కుమార్, రేణుక, నవీన్, వెంకటయ్య, జ్యోతి, ఫాతిమా, సంపత్, సురేశ్, రమేశ్, మున్ని, సంగీత తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చిట్యాల, ఏప్రిల్ 2 : అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని నవాబుపేట శివారులో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అదే గ్రామానికి చెందిన డ్రైవర్, ఓనర్లయిన శనిగరపు ఓదెలు, కానగాని కుమారస్వామిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ సురేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీల్లో నగదు సీజ్

డబ్బును సీజ్ చేస్తున్న ఎస్సై

ములుగు రూరల్, ఏప్రిల్ 2 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాహనాలను తనిఖీ చేసి పలువురు వాహనదారులు తరలిస్తున్న నగదును సీజ్ చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్ తెలిపారు. మల్లంపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో మంగళవారం ఛత్తీస్‌గఢ్ వెళ్తున్న వాహనంలో సంజయ్‌కుమార్ సాహు అనే వ్యక్తి నుంచి రూ. 52,500, సోమేశ్‌కుమార్ నుంచి రూ.6,800, మనీశ్‌కుమార్ బందె నుంచి రూ. 59,300 సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే వరంగల్ ఎనుమాముల మార్కెట్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కర్కగూడెం వెళ్లే అశోక్ లేల్యాండ్ వాహనంలో ప్రయాణిస్తున్న ఎస్కే అమ్జద్ నుంచి రూ. లక్ష, వెలిపెన రాజేశ్, పూనెం సంపత్‌కుమార్ నుంచి మరో రూ. లక్షను సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ సెల్ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గంజాయి కేసులో నలుగురి అరెస్ట్

కాటారం, ఏప్రిల్ 2 : గంజాయి రవాణా చేస్తున్న నలుగురు యువకులను మంగళవారం అరెస్ట్ చేసినట్లు సీఐ నాగార్జునరావు తెలిపారు. కాటారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులకు అరెస్ట్ వివరాలు వెల్లడించారు. మండలంలోని బయ్యారం గ్రామ పరిసరాల్లో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అక్కడకు వెళ్లారు. అటువైపు అనుమానాస్పదంగా వచ్చిన నలుగురు యువకులు పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నారు. వారిని విచారించగా కాటారానికి చెందిన మాడెం ప్రవీణ్‌కుమార్, గంట పరిపూర్ణం, బయ్యారానికి చెందిన జగజంపుల విష్ణు, కొత్తపల్లికి చెందిన సొదారి సునీల్‌గా గుర్తించారు. వీరి నుంచి రూ. 12 వేల విలువైన 430 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో ఎస్సై అభినవ్, ఎస్సై-2 హరిశేఖర్, సిబ్బంది లక్ష్మీరాజ్, వేణు, లవన్, నాగరాజు, తిరుపతి పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

గణపురం, ఏప్రిల్ 2 : మండల కేంద్రానికి చెందిన, దుర్గం రవి మంగళవారం తాటిచెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం.. రవి వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిగా యపడ్డాడు. దీంతో తోటి కార్మికులు రవిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గీత కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్య గౌడ్, సభ్యులు మార్క కుమార్ గౌడ్, మార్క చిన్న మొగిలి గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, ఆరెల్లి శంకర్ గౌడ్, బూర రాజగోపాల్ గౌడ్ కోరారు.

గుడుంబా విక్రయిస్తే చర్యలు

పలిమెల, ఏప్రిల్ 2 : గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తప్పవని ఎస్సై తమాషారెడ్డి హెచ్చరించారు. మంగళవారం పలిమెల మండలకేంద్రంలోని గుడుంబా స్థావరాలపై ఎస్సై తమాషారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 1980 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసి, 63 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై కేసులు పెట్టినట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. ఎస్సై మాట్లాడుతూ గుడుంబా, నిషేధిత వస్తువులు విక్రయిస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు. పోలీసులు క్రాంతికుమార్, హమీద్ టీఎస్ఎస్పీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

రేగొండ, ఏప్రిల్ 2 : మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన రాస లెనిన్ ఇటీవల మృతి చెందగా అతడి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. 2006-07లో శాయంపేట ఏపీఆర్ఎస్‌లో లెనిన్‌తో కలిసి పదో తరగతి చదువుకున్న మిత్రులంతా కలిసి సేకరించిన రూ. 1.50 లక్షలను బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అందుకు సంబంధించిన బాండ్‌ను మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. పిల్లల చదువు కోసం వినియోగించుకునేందుకు తమవంతు సాయం చేసినట్లు వారు తెలిపారు. ఓం బ్రహ్మం, జన్ను కుమార్, రాములు, గోవిందు, జంపయ్య, ఎండీ ఇమాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలపై బీజేపీ సన్నాహక సమావేశం

రేగొండ, ఏప్రిల్ 2 : రానున్న వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలో శాయంపేట, రేగొండ, గోరికొత్తపల్లి మండలాల బీజేపీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. దీనికి బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ హాజరయ్యారు. రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి, నాయకులు వెన్నం పల్లి పాపయ్య, లింగంపెల్లి ప్రసాదరావు, రాజ మౌళి, దేవు సాంబయ్య, మోరె రవీందర్, తిరుపతిరావు, లింగారెడ్డి, మోత్కుపల్లి బుచ్చిరెడ్డి, మల్లేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం, మంగపేటలో..

ఏటూరునాగారం/మంగపేట : ములుగు జిల్లా ఏటూరునాగారం, మంగపేట మండల కేంద్రాల్లో బీజేపీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించగా, ఆ పార్టీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ పాల్గొన్నారు. సమావేశాల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగులోత్ లక్ష్మణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ మూసుకు శ్రీనివాస్, రామరాజు, గండపల్లి సత్యం, వావిలాల జనార్దన్, వెంకటేశ్వర్లు, సంపత్, ప్రణయ్, శ్రీను, చంద్రారెడ్డి, మనోహర్, శివ, గంగ, చక్రి, ప్రేమలత, సత్యం, మమత, నిర